అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే బాలూనాయక్

నేరేడుగొమ్ము మండలాభివృద్ధికి కృషి

- దేవరకొండ ఎమ్మెల్యే బాలూనాయక్

చందంపేట(దేవరకొండ), ఫిబ్రవరి 20 : నేరేడుగొమ్ము మండలాభివృద్ధికి తన వంతుగా కృషి చేస్తానని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలూనాయక్ అన్నారు. మంగళారం మండలంలోని పలు గ్రామాల్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. తిమ్మాపురం, పలుగుతండా, నేరేడుగొమ్ము, కొత్తపల్లి, పెద్దమునిగల్, మోసంగడ్డతండా, చిన్నమునిగల్, కాచరాజుపల్లి గ్రామాల్లో రూ.కోటి నిధులతో చేపట్టిన సీసీ రోడ్లు, గ్రామపంచాయతీ భవన నిర్మాణాల పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుమూల గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. అనంతరం కాచరాజుపల్లి, బుగ్గతండా సమీపంలోని వేంకటేశ్వరస్వామి, బర్మా స్వామి ఆలయాల్లో పూజలు చేశారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ జాలె నర్సింహారెడ్డి, ముక్కామల వెంకటయ్యగౌడ్, ఎంపీడీఓ సరోజ, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు కృష్ణయ్య, బిక్కూనాయక్, పాపానాయక్, హరికృష్ణ, రాంసింగ్‌నాయక్, ధావూర్యానాయక్, రమేశ్‌నాయక్, శ్రీనునాయక్, వెంకటయ్య, శ్రీశైలంయాదవ్, యాదయ్య పాల్గొన్నారు.

మిర్యాలగూడ : కళాశాల వార్షికోత్సవంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బీఎల్‌ఆర్

విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు ఏర్పర్చుకోవాలి

- ఎమ్మెల్యే బీఎల్‌ఆర్, డీఐఈఓ దస్రూనాయక్

మిర్యాలగూడ, ఫిబ్రవరి 20 : విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు ఏర్పరుచుకొని ఆ దిశగా కష్టపడి చదివి భవిష్యత్‌లో పేరు, ప్రఖ్యాతలు సంపాదించాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, డీఐఈఓ దస్రూనాయక్ అన్నారు. మంగళవారం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల వార్షికోత్సవం సందర్భంగా వారు పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు చెడు వ్యసనాలకు బానిస కాకుండా చదువుపై దృష్టి సారించి వార్షిక పరీక్షల్లో ఉత్తమ ర్యాంకులు సాధించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించారు. కార్యక్రమంలో డాక్టర్ మువ్వా రామారావు, కోల సైదులు, కళాశాల ప్రిన్సిపాల్ ధన్‌రాజ్, అధ్యాపకులు వెంకటరమణ, పద్మ, మేరి, షీబా, బాలాజీ, ప్రణీత, సూరారెడ్డి పాల్గొన్నారు.

మాల్ వెంకటేశ్వర జూనియర్ కళాశాలలో..

మాల్ : చింతపల్లి మండలం మాల్‌లోని వెంకటేశ్వర జూనియర్ కళాశాల వార్షికోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల నృత్యాలు అలరించాయి.

కార్యక్రమంలో పిన్సిపాల్ కేశగొని వెంకటయ్యగౌడ్, కరస్పాండెంట్ అనంతుల వెంకటయ్య, డైరెక్టర్లు రమేశ్, రాజు, పర్వతాలు, కృష్ణ, వెంకటయ్య పాల్గొన్నారు.

స్పోర్ట్స్ కిట్లను సద్వినియోగం చేసుకోవాలి

- జడ్పీటీసీ పాశం సురేందర్‌రెడ్డి

క్రీడాకారులకు స్పోర్ట్స్ కిట్లు అందజేస్తున్న జడ్పీటీసీ సురేందర్‌రెడ్డి

మర్రిగూడ, ఫిబ్రవరి 20 : గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారులు స్పోర్ట్స్ కిట్లను సద్వినియోగం చేసుకొని క్రీడల్లో రాణించాలని జిల్లా ఫైనాన్స్ కమిటీ సభ్యుడు, జడ్పీటీసీ పాశం సురేందర్ రెడ్డి అన్నారు. మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి సొంత ఖర్చుతో సమకూర్చిన క్రికెట్, వాలీబాల్, టెన్నికాయిట్, క్యారమ్, చెస్ కిట్లను మంగళవారం స్థానిక బీఆర్ఎస్ కార్యాలయం ఎదుట క్రీడాకారులకు అందజేశారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ మాట్లాడుతూ మండలంలోని యువతకు అవసరమైన కిట్లను అందజేసినట్లు వెల్లడించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కట్కూరి వెంకటేశ్‌గౌడ్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు తోటకూరి శంకర్‌యాదవ్, సీనియర్ నాయకులు బచ్చు రామకృష్ణ, లపంగి నర్సింహ, పందుల పాండు, గంట కృష్ణసాగర్, ఎంపీటీసీలు శిలువేరు విష్ణు, నేనావత్ బంతిలాల్, దాసరి గోపాల్, మాజీ సర్పంచ్‌లు నల్ల యాదయ్య, మాదగోని శేఖర్, నాయకులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించాలి

- సీఐటీయూ జిల్లా నాయకుడు వెంకటేశం

చండూరు మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న సీఐటీయూ నాయకులు, కార్మికులు

చండూరు, ఫిబ్రవరి 20 : మున్సిపల్ కార్మికులకు నాలుగు నెలలుగా పెండింగ్ ఉన్న వేతనాలను వెంటనే చెల్లించాలని సీఐటీయూ జిల్లా నాయకుడు మొగుదాల వెంకటేశం అధికారులను కోరారు. మంగళవారం చండూరులోని మున్సిపల్ కార్యాలయం ఎదుట సీఐటీయూ ఆధ్వర్యంలో కార్మికులతో కలిసి ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెంటనే వేతనాలు చెల్లించకపోతే సమ్మెకు వెళ్తామని, మున్సిపాలిటీ ఎదుట నిరాహార దీక్ష చేపడుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో మున్సిపల్ కార్మికుల అధ్యక్ష, కార్యదర్శులు నాంపల్లి సైదులు, అన్నెపర్తి చినవెంకన్న, కార్మికులు నాగరాజు, లింగస్వామి, కలమ్మ, చంద్రమ్మ, ముత్తమ్మ, రేణుక, బక్కమ్మ, అలివేలు, జంగమ్మ, వెంకన్న పాల్గొన్నారు.

ప్రభుత్వం హామీలను వెంటనే అమలు చేయాలి

- ఎంపీపీ పోకల శ్రీవిద్యారాజు

మాడ్గులపల్లి, ఫిబ్రవరి 20 : ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని ఎంపీపీ పోకల శ్రీవిద్యారాజు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఆమె మాట్లాడుతూ అధికారంలోకి రాగానే రైతుబంధు నిధులు విడుదల చేసి రైతుల అకౌంట్‌లలో ఎకరానికి రూ.15వేల చొప్పున ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం సీజన్ పూర్తి కావొస్తున్నా నగదు జమ చేయలేదని అన్నారు. అలాగే రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని చేయకుండా రైతులను మోసం చేసిందన్నారు. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం అని చెప్పి బస్సుల సంఖ్యను పెంచకుండా ప్రయాణికులను ఇబ్బందికి గురి చేస్తుందని పేర్కొన్నారు. ఇప్పటికైనా వెంటనే ప్రభుత్వ హామీలను నెరవేర్చాలని, లేకుంటే ప్రజల ఆగ్రహానికి గురి కావాల్సి వస్తుందన్నారు. ఆమె వెంట పోకల రాజు ఉన్నారు.

రైతుబంధు విడుదలపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలి

- బీఆర్ఎస్ నాయకుడు లింగంగౌడ్

మర్రిగూడ, ఫిబ్రవరి 20 : రైతుబంధు నిధుల విడుదలపై ప్రభుత్వం స్పష్టతనివ్వాలని బీఆర్ఎస్ జిల్లా నాయకుడు చెర్కు లింగంగౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మండలంలోని శివన్నగూడెంలో విలేకరులతో ఆయన మాట్లాడారు. ఇప్పటి వరకు మూడు ఎకరాల వరకే రైతుబంధు సాయం అందిందన్నారు. డిసెంబర్‌లో ఇచ్చే రైతుబంధు ఇప్పటివరకు దిక్కు లేకపోవడంతో రైతన్నలు అప్పుల పాలు కావాల్సి వస్తుందని పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రైతులకు సకాలంలో రైతుబంధు సాయం అందినట్లు గుర్తుచేశారు. రైతులపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే వెంటనే అందరికీ రైతుబంధు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

ప్రభుత్వ పథకాల యూనిట్లు గ్రౌండింగ్ చేయాలి

- అదనపు కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్

సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్

నల్లగొండ, ఫిబ్రవరి 20 : బ్యాంకుల అనుసంధానంతో అమలు చేస్తున్న అన్ని పథకాల యూనిట్ల గ్రౌండింగ్‌ను మార్చినాటికి పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ అన్నారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశం మందిరంలో నిర్వహించిన జిల్లా బ్యాంకర్ల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. జిల్లాలోని అన్ని గ్రామీణ బ్యాంకులు ప్రతినెలా ప్రభుత్వ శాఖల సహకారంతో కనీసం ఒక ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమాన్ని నిర్వహించాలని సూచించారు. ఈ సందర్భంగా 2024-25 సంవత్సరానికి సంబంధించి రూ.12,835 కోట్లతో రూపొందించిన వనరుల ఆధారిత రుణ ప్రణాళికను విడుదల చేశారు. 2023 డిసెంబర్ త్రైమాసికానికి నిర్దేశించిన లక్ష్యాలను సాధించినట్లు బ్యాంకర్లు తెలిపారు. కార్యక్రమంలో ఆర్‌బీఐ ఏజీఎం గౌమతి, నాబార్డు డీడీఎం వినయ్‌కుమార్, డీఆర్డీఓ నాగిరెడ్డి, ఎల్‌డీఎం స్వామి, జిల్లా పరిశ్రమల మేనేజర్ కోటేశ్వర్ రావు, ఇతర అధికారులు, బ్యాంకు కో ఆర్డినేటర్లు పాల్గొన్నారు.

హాలియాలో వీరబ్రహ్మేంద్రస్వామి కల్యాణోత్సవం

వైభవంగా వీరబ్రహ్మేంద్రస్వామి కల్యాణం

హాలియా, ఫిబ్రవరి 20 : హాలియాలో గోవిందమాంబ దేవి సమేత పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ 19వ వార్షికోత్సవం సందర్భంగా స్వామివారి కల్యాణాన్ని మంగళవారం వైభవంగా నిర్వహించారు. కల్యాణాన్ని తలికించేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఈ సందర్భంగా స్వామివారికి పంచామృతాభిషేకం, విష్ణు సహస్రనామ పారాయణం నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేసి అన్నదానం చేశారు. సాయంత్రం మున్సిపాలిటీ పురవీధుల్లో స్వామివారిని ఊరేగించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు చెన్నోజు మోహనాచారి, అర్చకులు గొట్టిముక్కల నర్సింహాచార్యులు, కమిటీ సభ్యులు సత్తయ్యచారి, కోటాచారి, సత్యనారాయణచారి, శంకరాచారి, కొండలాచారి, వెంకటాచారి పాల్గొన్నారు.

లేఖానంద స్వామి మృతికి సంతాపం

నల్లగొండ రూరల్, ఫిబ్రవరి 20 : ప్రముఖ సాహితీవేత్త, రంగస్థల కళాకారుడు డాక్టర్ లింగనబోయిన లేఖానందస్వామి అకాల మరణం సాహితీ లోకానికి తీరని లోటని పలువురు కళాకారులు సంతాపం ప్రకటించారు. ఆదివారం రాత్రి గుండెపోటుతో మరణించిన లేఖానంద స్వామి అంత్యక్రియల్లో పలువురు కవులు, కళాకారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ తండు కృష్ణ కౌండిన్య మాట్లాడుతూ కథకుడిగా, పద్య కవిగా, నాటక రచయితగా లేఖానంద స్వామి చెరగని ముద్ర వేశారన్నారు. ఆయన పార్థివదేహానికి నివాళి అర్పించిన వారిలో సృజన సాహితీ అధ్యక్షుడు పెరుమాళ్ల ఆనంద్, డాక్టర్ బెల్లి యాదయ్య, మేరెడ్డి యాదగిరెడ్డి, వేముల ఎల్లయ్య, అంబటి వెంకన్న, సాగర్ల సత్తయ్య, లింగమూర్తి, కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి, రఘువీర్ ప్రతాప్, కోమలి కళా సమితి సభ్యులు బక్క పిచ్చయ్య, రఘుపతి, భాస్కర్ ఉన్నారు.

లక్ష్మీనారాయణ స్వామి కల్యాణం

కట్టంగూర్, ఫిబ్రవరి 20 : మండల కేంద్రంలో లక్ష్మీనారాయణస్వామి కల్యాణోత్సవాన్ని మంగళవారం రాత్రి వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పూజారి రామడుగు శ్రీనివాస్‌శర్మ ఆధ్వర్యంలో గణపతి పూజ, రక్షాబంధనం, పుణ్యాహవచనం, హోమం, అగ్నిప్రతిష్ట, కుంకుమార్చన, అభిషేకం, ధ్వజారోహణం నిర్వహించారు. కల్యాణం అనంతరం స్వామివారిని గ్రామ పురవీధుల్లో ఊరేగింపు చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ రెడ్డిపల్లి మనోహర్, మీలా వేణు, గుండు వెంకన్న, రెడ్డిపల్లి సైదులు, కడారి మల్లికార్జున్, గోపినాథ్, మంగమ్మ పాల్గొన్నారు.

గ్రూప్-1లో క్రీడా కోటా అమలుపై హర్షం

చిట్యాల, ఫిబ్రవరి 20 : రాష్ట్ర ప్రభుత్వం గ్రూప్-1 నోటిఫికేషన్‌లో 2 శాతం క్రీడా కోటాను అమలు చేయడంపై ఉమ్మడి నల్లగొండ జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు ఇమామ్ కరీం హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం స్థానికంగా ఆయన మాట్లాడుతూ.. డీఎస్పీ, కమర్షియల్ ట్యాక్స్ ఆఫీసర్ పోస్టులు క్రీడాకారులకు కేటాయిస్తూ నోటిఫికేషన్ విడుదల చేయడం ఆహ్వానించదగిన విషయమని అన్నారు.

ఒలింపియాడ్‌లో న్యూస్టాండర్డ్ విద్యార్థుల ప్రతిభ

నందికొండ, ఫిబ్రవరి 20 : రామానుజన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో నిర్వహించిన ఒలింపియాడ్‌లో నందికొండలోని పైలాన్ కాలనీకి చెందిన ది న్యూ స్టాండర్డ్ స్కూల్ విద్యార్థులు జిల్లా, రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనబర్చినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ శివ మంగళవారం విలేకరులకు తెలిపారు. ఇంగ్లిష్, మ్యాథ్స్, సైన్స్ పరీక్షల్లో రాష్ట్రస్థాయిలో రిజ్వాన్ ప్రథమ స్థానం, జిల్లా స్థాయిలో అబ్దుల్ కలాం(ప్రథమ), హఫీజుతోపాటు ఎనిమిది మంది ప్రతిభ కనబర్చినట్లు తెలిపారు. విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అభినందించారు.

విద్యార్థులను అభినందిస్తున్న పాఠశాల ప్రిన్సిపాల్ శివ, ఉపాధ్యాయులు

బీసీలకు రాజ్యంగబద్ధమైన వాటా కావాలి

- బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల

సమావేశంలో మాట్లాడుతున్న బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్

నల్లగొండ రూరల్, ఫిబ్రవరి 20 : బీసీలకు కావాల్సింది సబ్సిడీలు, రాయితీలు కాదని, రాజ్యాంగబద్ధమైన వాటా కావాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని బీసీ సంక్షేమ సంఘం భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ఎన్నికల మ్యానిఫెస్టోలో పేర్కొన్న విధంగా బీసీ రిజర్వేషన్లను 42 శాతం పెంచాలన్నారు. తమ హక్కుల సాధన కోసం అలుపెరగని పోరాటం చేస్తామన్నారు. అనంతరం బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడిగా చండూరుకు చెందిన మధు యాదవ్‌ను నియమిస్తూ ఉత్తర్వులు అందజేశారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు చక్రహరి రామారాజు, ప్రధాన కార్యదర్శి నేలపట్ల సత్యనారాయణ, వర్కింగ్ ప్రెసిడెంట్ కాసోజు విశ్వనాథం, శంకర్, కాశయ్యగౌడ్, భజరంగ్‌ప్రసాద్, లింగంగౌడ్, సైదులుగౌడ్, మల్లికార్జున్, కిరణ్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌కేవీ జిల్లా అధ్యక్షుడు వెంకట్‌రెడ్డికి పరామర్శ



గుర్రం వెంకట్‌రెడ్డిని పరామర్శిస్తున్న బీఆర్ఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి

చండూరు, ఫిబ్రవరి 20 : బీఆర్ఎస్‌కేవీ జిల్లా అధ్యక్షుడు గుర్రం వెంకట్‌రెడ్డి మాతృమూర్తి గుర్రం నర్సమ్మ ఇటీవల మృతి చెందడంతో బీఆర్ఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి మంగళవారం మండలంలోని శిర్దపల్లిలో బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన మాట్లాడుతూ.. ఉద్యమనాయకురాలు నర్సమ్మ మృతి బాధాకరమన్నారు. ఆయన వెంట డీసీసీబీ డైరెక్టర్ చింతల దామోదర్‌రెడ్డి, బీఆర్‌టీయూ స్టేట్ సెక్రటరీ ఢిల్లీ మాధవరెడ్డి, నాయకులు శ్యాంసుందర్, నగేశ్, ఆంజనేయులు, మల్లేశ్, యాదగిరిరెడ్డి ఉన్నారు.

ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

చందంపేట, ఫిబ్రవరి 20 : చందంపేట ప్రాథమిక పాఠశాల విద్యార్థులు మంగళవారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఒక్కరోజు ఉపాధ్యాయులుగా, ప్రజాప్రతినిధులుగా, ఉన్నతాధికారులుగా విధులు నిర్వహించి ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో హెచ్ఎం జగన్, లోక్యా నాయక్ పాల్గొన్నారు.

అక్రమంగా తరలిస్తున్న పశువుల పట్టివేత

మిర్యాలగూడ రూరల్ : ఫిబ్రవరి 20 : పశువులను తరలిస్తున్న వాహనాన్ని రూరల్ పోలీసులు మంగళవారం ఉదయం 5 గంటల సమయంలో పట్టుకున్నారు. ఎస్ఐ సతీశ్‌వర్మ తెలిపిన వివరాల ప్రకారం... సూర్యాపేట జిల్లా కోదాడ నుంచి అచ్చంపేటకు మినీ ట్రావెల్స్‌లో తరలిస్తుండగా కోదాడ-జడ్చర్ల రహదారిపై వెంకటాద్రిపాలెం వద్ద వాహనాల తనిఖీలో పది పశువులు, రెండు ఆవులు, ఎనిమిది దూడలను తరలిస్తున్న వాహనం పట్టుబడినట్లు తెలిపారు. పశువులను తరలించే వ్యక్తి మహ్మద్ ఫయామ్‌పై కేసు నమోదు చేసి పశువులను కల్వకుర్తిలోని వెల్దండ గోశాలకు తరలించినట్లు ఎస్ఐ తెలిపారు.

పీడీఎస్ బియ్యం పట్టివేత

మిర్యాలగూడ రూరల్ : ఫిబ్రవరి 20 : మండలంలోని రెండు గ్రామాల్లో నిల్వ చేసిన పీడీఎస్ బియ్యాన్ని రూరల్ పోలీసులు సోమవారం రాత్రి పట్టుకున్నారు. రూరల్ ఎస్ఐ సతీశ్‌శర్మ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని ఆలగడపకు చెందిన జిల్లా భిక్షం ఇంట్లో నిల్వ చేసిన 15 క్వింటాళ్ల బియ్యం, దొండవారిగూడెంలో 23 కింటాళ్ల బియ్యం పట్టుబడినట్లు తెలిపారు. బియ్యాన్ని సివిల్ సప్లయ్ డీటీ ఠాగూర్ సురేంద్రసింగ్‌కు అప్పగించినట్లు చెప్పారు. బియ్యం పట్టుబడిన ఇంటి యజమానులపై కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ తెలిపారు.

స్కాలర్‌షిప్ విడుదల చేయాలని ఏబీవీపీ ధర్నా

కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న ఏబీవీపీ కార్యకర్తలు

నల్లగొండ, ఫిబ్రవరి 20 : రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్ ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్స్ విడుదల చేయాలని ఏబీవీపీ జిల్లా కన్వీనర్ ఆవుల సంపత్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం ఏబీవీపీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్కాలర్‌షిప్స్ విద్యార్థుల భిక్ష కాదని, అది విద్యార్థుల హక్కు అని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే స్కాలర్‌షిప్స్, ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేస్తామని ప్రగల్భాలు పలికిన సీఎం రేవంత్‌రెడ్డి మొద్దు నిద్ర వీడి బకాయిలను వెంటనే విడుదలచేయాలని, లేకుంటే రానున్న రోజుల్లో సెక్రటేరియట్, సీఎం ఇంటిని ముట్టడిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు అల్లి సింధు, నగర కార్యదర్శి నాంపల్లి మధు, నగర సంయుక్త కార్యదర్శి బండారు వేణు, జోనల్ ఇన్‌చార్జీలు శివాజీ, శ్రీనందిని, కార్యకర్తలు శంకర్, శివ, అనిత పాల్గొన్నారు.

దైవచింతనతో మానసిక ప్రశాంతత

- నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

నకిరేకల్ : గీతా మందిరం బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే వేముల వీరేశం

నకిరేకల్, ఫిబ్రవరి 20 : దైవ చింతనతో మానసిక ప్రశాంతత చేకూరుతుందని, ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మికత వైపు అడుగులు వేయాలని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. నకిరేకల్ పట్టణంలోని గీతా మందిరంలో శ్రీమద్భగవద్గీత మందిరం 26వ వార్షిక బ్రహ్మోత్సవాలు ఆలయ అర్చకుడు కృష్ణమూర్తి ఆధ్వర్యంలో మంగళవారం పరిసమాప్తి అయ్యాయి. ఉదయం మలయాళ స్వామిపూజ అనంతరం లక్ష్మీనారాయణ యజ్ఞం నిర్వహించారు. మహాత్ముల ప్రవచనాల అనంతరం అన్నప్రసాద వితరణ చేశారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే వీరేశం హాజరై పూజలు చేశారు. కార్యక్రమంలో శ్రీమద్భగవద్గీత ప్రచార మండలి అధ్యక్షులు పబ్బతి వెంకన్న, ఉపాధ్యక్షుడు మంచుకొండ సోమయ్య, ప్రధాన కార్యదర్శి కొత్తూరు వెంకటేశ్వర్లు, మాజీ అధ్యక్షురాలు సోమ గీత, టీపీసీసీ పూర్వ కార్యదర్శి దైద రవీందర్, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

రైతులను ఆదుకోవాలి : సీపీఐ

ఎండిన పొలాలను పరిశీలిస్తున్న సీపీఐ నాయకులు

చిట్యాల, ఫిబ్రవరి 20 : పంటలు ఎండిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి లొడంగి శ్రవణ్‌కుమార్ డిమాండ్ చేశారు. మండలంలోని వనిపాకలలో ఎండిపోయిన పంట పొలాలను సీపీఐ నాయకులు మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెవెన్యూ, వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో ఎండిన పొలాలను పరిశీలించి నివేదికలు తయారు చేయాలని కోరారు. కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి అక్బర్, ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు షరీఫ్, నాయకులు భిక్షం, సత్తయ్య పాల్గొన్నారు.

మానవ అక్రమ రవాణా నిరోధానికి సమష్టి కృషి : సీడీపీఓ

బాలికలకు అవగాహన కల్పిస్తున్న సీడీపీఓ పద్మావతి

నిడమనూరు, ఫిబ్రవరి 20 : మానవ అక్రమ రవాణాను నిరోధించేందుకు సమష్టిగా కృషి చేయాలని అనుముల ఐసీడీఎస్ ప్రాజెక్ట్ సీడీపీఓ గంధం పద్మావతి అన్నారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్, కస్తూర్బా పాఠశాలలో ఉజ్వల స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు మానవ అక్రమ రవాణా, లైంగిక వేధింపులపై మంగళవారం ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఆడపిల్లల అక్రమ రవాణాకు గురికాకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలనే అంశంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సైదాబేగం, ప్రధానోపాధ్యాయుడు నర్సిరెడ్డి, కృష్ణవేణి, శ్రీదేవి, సైదా, సురేశ్, అనిల్, కృష్ణవేణి, రాజేశ్వరి, పద్మ, పద్మజ, వహీదా, ఝాన్సీ పాల్గొన్నారు.

నకిరేకల్ మున్సిపల్ కమిషనర్‌గా బాలయ్య



కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరిస్తున్న బాలయ్య

నకిరేకల్, ఫిబ్రవరి 20 : నకిరేకల్ మున్సిపల్ కమిషనర్‌గా డి.బాలయ్య మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ కమిషనర్‌గా పనిచేసిన బాలాజీ రంగారెడ్డి జిల్లా కొత్తూరు మున్సిపాలిటీకి బదిలీపై వెళ్లారు. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ గోషామహల్ సర్కిల్-14 స్పెషల్ గ్రేడ్ కమిషన్‌లో పనిచేస్తున్న బాలయ్య బదిలీపై ఇక్కడకు వచ్చారు. ఈ సందర్భంగా బాలయ్యకు అధికారులు, కార్యాలయ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

ఆస్పత్రి నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలి

- ఎంపీపీ ముత్తిలింగయ్య

ఆస్పత్రి నిర్మాణ పనులు పరిశీలిస్తున్న ఎంపీపీ ముత్తిలింగయ్య, ఎంపీడీఓ జ్ఞానప్రకాశ్‌రావు

కట్టంగూర్, ఫిబ్రవరి 20 : ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవన నిర్మాణ పనులను నాణ్యతతోపాటు త్వరగా పూర్తి చేయాని ఎంపీపీ జిల్లా ముత్తిలింగయ్య అన్నారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 15వ ఆర్థిక నిధులు రూ.1.56 కోట్లతో నిర్మిస్తున్న నూతన భవన నిర్మాణ పనులతోపాటు శ్మశానవాటిక పనుల పురోగతిని మంగళవారం అధికారులతో కలిసి పరిశీలించి మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీడీఓ జ్ఞానప్రకాశ్‌రావు, ఎంపీఓ అబ్రహాం, కాంట్రాక్టర్ కక్కిరేణి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

నిడమనూరులో శ్రీశైలం బస్ స్టాప్

నిడమనూరు, ఫిబ్రవరి 20 : మండల వాసులకు భద్రాచలం నుంచి శ్రీశైలం వెళ్లే బస్సు అందుబాటులోకి వచ్చింది. గతంలో శ్రీశైలం బస్సుకు స్టాప్ ఉన్నప్పటికీ ప్రయాణికులు ఎక్కడం లేదన్న కారణంతో స్టాప్‌ను రద్దు చేశారు. తాజాగా నిడమనూరుకు చెందిన కట్టా నర్సింహారావు భద్రాచలం డిపో రీజినల్ మేనేజర్‌కు పాత తాలూకా కేంద్రమైన నిడమనూరులో స్టాప్ ఏర్పాటు చేయాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. స్పందించిన డిపో మేనేజర్ మంగళవారం నుంచి ఉదయం 10:30 గంటలకు నిడమనూరులో స్టాప్ ఏర్పాటు చేస్తూ ఆదేశాలు జారీ చేశారు.

గర్భిణులు ధ్యానం, యోగా చేయాలి : గైనకాలజిస్టులు